
# అర్హులందరికీ అభయ హస్తం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- బీబీనగర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

బీబీనగర్, జనవరి 2 : అర్హులందరికీ అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాలను అందజేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో పాల్గొని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దరఖాస్తు స్వీకరించారు అంతకు ముందు పడమటిసోమార లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మండలానికి వచ్చిన ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కాల సుధాకర్ గౌడ్, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, తాసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, సర్పం చ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సురకంటి సతిరెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, సందిగారి బస్వయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సర్పంచులు పాల్గొన్నారు.


బీబీనగర్: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## దరఖాస్తుల స్వీకరణ పరిశీలన

చౌటుప్పల్‌రూరల్/వలిగొండ : చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో వలిగొండ మండలకేంద్రంలోని కొనసాగుతున్న ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణను కలెక్టర్ జె హనుమంతు కొండిబా మంగళవారం పరిశీలించారు. దరఖాస్తులు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని శిబిరంలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఐదు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్న వారు అధికారుల నుంచి రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కొనసాగుతున్న తీరును తాసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. వలిగొండలో ఏఓ అంజనీదేవి, ఆర్ఐ మనోహర్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

భువనగిరి అర్బన్,: ప్రజా పాలనలో భాగంగా మంగళవారం కూడ దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. పట్టణ పరిధిలోని మాసుకుంటకాలనీ, బొమ్మాయిపల్లి, హుసేనాబాద్, పట్టణంలోని జలీల్‌పేట కాలనీలలో ఆయా వార్డులకు సంబంధించిన అధికారులు కమిషనర్ బి.నాగిరెడ్డి, కె.నరేశ్ రెడ్డి, కృష్ణవేణి, కొండల్‌రావు పాల్గొని మంగళవారం దరఖాస్తులను స్వీకరించారు. రెండో వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,కౌన్సిలర్లు గుండెగల్ల అంజయ్య ఎల్లయ్య, జిట్ట వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా బొల్లెపల్లిలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- భూదాన్ పోచంపల్లి : మండలంలోని జూలూరు, జిబ్లక్‌పల్లి , మున్సిపాలిటీ పరిధిలోని 4,12, వార్డుల్లో, ఇందిరా నగర్, భావన రుషిపేటలో ప్ర జా పాలన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమ ంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతా మల్లారెడ్డి, తాసీల్దార్ ఎంపీడీఓ బాల శంకర్, మున్సిపల్ ఇన్‌చార్జి దేవ్ సింగ్, కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంఆర్ఐ వె కట్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.


భువనగిరిఅర్బన్: బొల్లెపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : జూలూరులో లోదరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, తాసీల్దార్ వీరాబాయి

# కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు


కలెక్టర్‌కు బొకేను అందిస్తున్న ఉద్యోగ సంఘాల నేత ఉపేందర్ రెడ్డి

భువనగిరి అర్బన్, జనవరి 2 : కొత్త సంవత్సరం సందర్భంగా కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలెక్టర్‌తోపాటు అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్ రావును కలిశారు. పూల మొక్కలు, బొకేలు అందించి.. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు ఉపేందర్ రెడ్డి, జగన్, భగత్, ఖదీర్ పాల్గొన్నారు.

## టీజీఎల్ఏ జిల్లా అధ్యక్షుడిగా లింగయ్య

సంస్థాన్ నారాయణపురం,జనవరి 2 : రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మెరుగు లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి అశోక్ కమార్, కౌన్సిలర్‌గా మాల వెంకట్‌రెడ్డి, అనంతయ్య,మందడి వెంకట్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. కొండల్, నర్సింహ పాల్గొన్నారు.



మెరుగు లింగయ్య,దొడ్డి అశోక్‌కుమార్

## కుంట్లగూడెంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల రూరల్ జనవరి 2 : మండలంలోని కుంట్లగూడెం గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా మందులు, స్కూల్ బ్యాగ్‌లు, షూస్‌ను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జయంత్ కుమార్, దివీస్ అధికారులు వల్లూరి వెంకటరాజు, ఎస్. సాయికృష్ణ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు



చౌటుప్పల్ రూరల్ : కుంట్లగూడెంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జయంత్ కుమార్

## నాగార్జునకు పోలీస్ సేవా పతకం



యాదాద్రి భువనగిరి, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ కోమండ్లపల్లి నాగార్జున పోలీస్ సేవా పతకానికి ఎంపికయ్యారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సేవా పతకాలను ప్రకటించింది. నాగార్జున ఆలేరు నియోజకవర్గంలో ఇంటెలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. గతంలో ఆయనను పలు పతకాలు వరించాయి. సేవా పతకానికి ఎంపిక కావడంపై సహచర ఉద్యోగులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.


సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అంజయ్య

## రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌కు శుభాకాంక్షలు

భువనగిరి అర్బన్, జనవరి 2 :రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా బార్ సోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్యావసరాల పంపిణీ

భువనగిరి అర్బన్, జనవరి 2: పట్టణంలోని 7వ వార్డుకు చెందిన గంగదేవి మల్లేశ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ, దిడ్డికాడి శ్రీనివాస్, రేపాక రజిని, స్వామి పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

భువనగిరి అర్బన్, జనవరి 2 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండలంలోని బీఎన్‌తిమ్మాపురంలో మంగళవారం ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, సర్పంచ్ పిన్నం లతా రాజు, భువనగిరి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, గ్రామస్తులు దొంకెన ప్రభాకర్, జిన్న పాండు, ప్రభాకర్, బాలు యాదవ్, పాముల నర్సింహ పాల్గొన్నారు.


భువనగిరి అర్బన్ : రాముడి అక్షింతల ఊరేగింపుగా తీసుకొస్తున్న సత్తిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం : అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన స్వామి వారి అక్షింతలను ట్రస్ట్ సభ్యులు చిల్లాపురంలో మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దోటి సైదులు, తనురోజు నవీన్‌చారి, పెట్టుగుల నర్సింహ, పాశం ప్రవీణ్,మేకల కరుణాకర్, పర్సాబోయిన శేఖర్,మహేశ్ పాల్గొన్నారు.


నారాయణపురం: అక్షింతలు పంపిణీ చేయడానికి తీసుకొస్తున్న సభ్యులు

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

గుడిపల్లి, జనవరి 2 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాస్, గుడిపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎ.ప్రభుదాస్ డిమాండ్ చేశారు. గుడిపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.

# రాచకాల్వలో రైతుల శ్రమదానం


జాలకత్వ వద్ద శ్రమదానం చేస్తున్న ఆయకట్టు రైతులు

శాలిగౌరారం, జనవరి 2: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రవాహ మార్గంలోని జాలకుంట కత్వ వద్ద అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క, చెత్తా చెదారాన్ని ఆయకట్టు రైతులు తొలగించారు. రైతు సంఘం ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో తిరుమలరాయినిగూడెం, జాలోనిగూడెం, రామగిరి గ్రామాలకు చెందిన రైతులు ట్రాక్టర్‌పై వెళ్లి నీటికి అడ్డుగా ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. దీంతో నీరు సాఫీగా ప్రాజెక్టులోకి చేరనుంది. రామగిరి ఉపసర్పంచ్ అకుల శ్రీను, పడాల సైదులు, పెంబెళ్ల శ్రీను, పడాల రమేశ్, యాదయ్య, వెంకన్న, సైదులు ఉన్నారు.